నేటి దినపత్రిక
18వ సంవత్సరం
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,29 మార్చి 2025 8 పేజీలు

### చిన్న వెంకన్న హుండీ ద్వారా
## రూ.86 లక్షల ఆదాయం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి హుండీ లెక్కింపు శుక్రవారం ఉదయం ప్రమోద కళ్యాణ మండప ఆవరణలో దేవాలయ ఈవో సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు నడుమ దేవాలయ సిబ్బంది హుండీల లెక్కింపు నిర్వహించారు. గడచిన 11 రోజులకు గాను జరిగిన ఈహుండీ లెక్కింపులో శ్రీవారికి నగదు రూపేణ రూ,86,52, 879లు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో సత్యనారాయణ మూర్తి తెలిపారు. అలాగే భక్తులు సమర్పించిన కానుకల రూపేనా 103 గ్రాముల బంగారం,

తరువాయి 2లో..

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**- సర్వ మానవాళి సుఖ సంతోషాలు రంజాన్ ప్రార్థనల ముఖ్యోద్దేశ్యం**
**- ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ వెట్రిసెల్వి**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సర్వ మానవాళి సుఖ సంతోషాలు రంజాన్ ప్రార్థనల ముఖ్యోద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. స్థానిక గిరిజన భవన్‌లో మైనారిటీస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం జరిగిన 'ఇఫ్తార్' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాసమని, రంజాన్ మాసంలో చేసే ఉపవాస దీక్ష ద్వారా మానసిక, శారీరక పవిత్రత చేకూరుతుందన్నారు. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, ఓర్పు,సహనం,ప్రతీ ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలన్నది రంజాన్ ఉపవాసదీక్షల ప్రధాన సందేశమన్నారు. సర్వ మతాలసారం ఒక్కటేనని,ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ,సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందిస్తాయన్నారు. మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నాదని,వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. ఈసందర్భంగా ఉపవాసదీక్షచేసిన చిన్నారులతో, ముస్లిం మత పెద్దలతో కలిసి 'ఇఫ్తార్' విందులో కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ పీడీ కె.విజయరాజు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి ఎన్ .ఎస్. కృపావరం, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, జిల్లా బి.సి సంక్షేమాధికారి నాగరాణి, బిసి కార్పొరేషన్ ఈడీ పుష్పలత, ఎస్.సి., కార్పొరేషన్ ఈడీ ముక్కంటి, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ పి.నాగార్జునరావు, వ్యవసాయశాఖ జేడీ హబీబ్ భాషా, సెట్వెల్ మేనేజర్ ప్రభాకర్,ముస్లిం మతపెద్దలు, ప్రభృతులు పాల్గొన్నారు.

### రూ.23 కోట్ల 75 లక్షలతో భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్
### ఐసీయూ 50 బెడ్స్ ఏర్పాటు ..

ఏప్రిల్ నెలలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తాం ..
రాష్ట్రంలో అత్యధికంగా సిఎస్ఆర్ నిధులను తీసుకువచ్చి నరసాపురం పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు ..
కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ వెల్లడి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన భీమవరం ఏరియా ఆసుపత్రికి పీఎం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకంలో క్రిటికల్ కేర్ ఐసీయూ 50 బెడ్స్ ఏర్పాటుకు 23 కోట్ల 75 లక్షల రూపాయలు నిధులు మంజూరు కావడంతో ఏప్రిల్ నెలలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తామని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

తరువాయి 2లో..

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో
## 174 సమస్యలు ..





**- నూజివీడు నియోజకవర్గ ప్రజలకు పెద్ద పాలేరులా పనిచేస్తా**
**- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి**

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి క్యాంప్ ఆఫీసు నందు శుక్రవారం నిర్వహించిన మెగా ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభించింది, ప్రజా దర్బార్ కార్యక్రమంలో 174 అర్జీలు రాగా వాటిలో అధికంగా రెవెన్యూ, సివిల్, రైసు కార్డులు,భూ సమస్యలు అధికంగా రాగా అన్ని అర్జీలను స్వయంగా స్వీకరించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టిన రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఉదయం 10 గంటలకు మొదలై సాయంత్రం 6 గంటల వరకూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రతీ ఒక్క అర్జీనీ స్వయంగా స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించి తక్షణ పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులకు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

తరువాయి 2లో..

### టీ.నర్సాపురం మండలంలో
## అక్రమ మట్టి తవ్వకాల జోరు..?



**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** టీ.నర్సాపురం మండలంలో అక్రమ మట్టి తవ్వకాల జోరు నానాటికి పెరుగుతోంది. వందల సంఖ్యలో ట్రిప్పుల వారీగా మట్టి తరలింపు జరుగుతోంది. గత కొంత కాలంగా చెరువుని తవ్వుతున్నారని స్థానికుల నుండి ఫిర్యాదులు వస్తున్నా కొందరు అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో ఒక గ్రామ రెవెన్యూ అధికారి అలసత్వం వల్లే అక్రమ మట్టి తవ్వకాలు జోరు పెరుగుతోందని సమాచారం. పదుల సంఖ్యలో జెసిబిలతో వర్కులు జరుగుతున్నాయి. ట్రాక్టర్ ట్రక్కు మట్టి రూ.400 నుంచి 550 వరకు అమ్మకం జరుగుతోంది. అనధికారంగా నిర్వహించే లేఔట్లకి ఈ మట్టి తరలిస్తున్నట్లు సమాచారం. కాగా మండలం లోని అల్లం చర్ల, జగ్గవరం, బంధం చర్ల,టి.నరసా పురం, మక్కినవారిగూడెం,బండివారిగూడెం, సింగరాయపాలెం, బొర్రంపాలెం గ్రామాల్లో మట్టి తవ్వకాలు బాగా జరుపుతున్నట్టు పలువురు పేర్కొంటున్నారు.

**అక్రమ తవ్వకాలు సహించేది లేదు : తాసిల్దార్**

ఇదిలా ఉండగా మట్టి అక్రమ తవ్వకాలపై తాసిల్దార్ టి.సాయిబాబుమాట్లాడుతూ అక్రమ లేఅవుట్ల నిర్మాణాలకు మట్టి అమ్ముకునే వారు ఎవరైనా సరే ఇష్టారాజ్యంగా మట్టిని తరలించి అమ్ముకుంటూ కంటపడితే జెసిబి, ట్రాక్టర్లు,లారీలు సీజ్ చేసికోర్టుకు పంపుతామని హెచ్చరించారు. ఈ మండలంలో అటువంటి వారు ఎక్కువగా కనబడుతున్నారని, వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసు కుంటామని తహ సిల్దార్ సాయిబాబు వివరించారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



పాలకోడేరు,మేజర్ న్యూస్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఆర్థికంగా బలపడాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాలకోడేరు మండల సమైక్య భవనం నందు నిర్వహిస్తున్న బ్యూటిషన్ కోర్సును పరిశీలించి ,బ్యాంకు లింకేజీ, ఉన్నతీకరణపై ఎస్ హెచ్ జి మహిళలకు సర్ఫ్ ద్వారా అందజేస్తున్న శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ డిఆర్డిఏ, స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్యూటిషన్ కోర్సును జిల్లాలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ అనంతరం పీఎంఈజిపి పథకం ద్వారా రూ.10 లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణ సదుపాయాన్ని అందజేయనున్నారని, దీనితో బ్యూటీ పార్లర్ ఏర్పాటు చేసుకోవచ్చు అన్నారు. జిల్లాలోని ఒక్కొక్క మండలాన్ని ఎంపిక చేసి జిల్లా అంతటికి ఒక్కొక్క పథకానికి శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని, అలాగే ఇంకొక మండలంలో చెఫ్ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బ్యూటిషన్ శిక్షణను నిబద్ధత పూర్తిచేసి, లేటెస్ట్ ఎక్విప్మెంట్ తో నాణ్యమైన సేవలను అందించాలని సూచించారు. సెల్ఫ్ అడిషనల్ డైరెక్టర్,స్పెషల్ ఆఫీసర్ సరళ మాట్లాడుతూ పేద మహిళల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం అనేక రుణాలను మంజూరు చేస్తుందన్నారు. వాటిని సరైన రీతిలో సద్వినియోగం చేసుకునేందుకు మహిళలు కృషి చేయాలన్నారు. పేద మహిళల సమాచారాన్ని సేకరించి జీవనోపాధుల యాప్ నందు పొందుపరచడం జరుగుతుందని, ద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ఎంఎస్ఎస్ వేణుగోపాల్, తహసిల్దార్ విజయలక్ష్మి, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## అనూహ్యం నాటిక ఉత్తమ తృతీయ బహుమతి



పాలకొల్లు,మేజర్‌న్యూస్: వీరవాసరం కళా పరిషత్ వారు ఈ నెల 24 నుండి 27 వరకు నిర్వహించిన జాతీయ స్థాయి నాటిక పోటీలు లో పాలకొల్లు నటి నట సంక్షేమ సమాఖ్య కళా కారులు ప్రదర్శించిన అనూహ్యం నాటిక ఉత్తమ తృతీయ బహుమతి అందుకుంది. మరియు ఉత్తమ ద్వితీయ నటుడుగా ఆనంద రామయ్య పాత్ర అద్భుతం గా పోషించిన ఎం.వి. రాజర్షి, ధనుష్ కోటి పాత్రతో హాస్యాన్ని పండించిన గుడాల హరిబాబు ఉత్తమ హాస్య నటుడు, రంజిత పాత్రను పోషించిన మాధవి ఉత్తమ క్యారెక్టర్ నటి గా బహుమతులు అందుకున్నారు. ఈ నాటిక రచన తాళాబత్తుల వెంకటేశ్వరరావు, దర్శకత్వం కత్తుల రామ మోహన్ రావు,ఈ నాటికలో మాదిరెడ్డి శ్రీనివాస్,బి. శ్యాం శేఖర్,ఎస్. జ్యోతి రాణి నటించారు. సంగీతం వై. సాయి తేజ, మేకప్ కె.నాగు వ్యవహరించారు. బహుమతులు పొందిన నాటిక బృందాన్ని పాలకొల్లు పట్టణం లో వివిధ కళా సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలియ చేశారు ,

## మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండ





- ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

పెదపాడు, మేజర్ న్యూస్ : పెదపాడు మండలం వట్లూరు లోని మస్జిద్ ప్రాంగణంలో జరిగిన దావత - ఏ- ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు స్వీట్స్ తినిపించడంతోపాటు, ఇఫ్తార్ విందును స్వయంగా వడ్డించారు.

# గ్రౌండ్ ట్రూతింగ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిన చేసిన జేసి

పెనుగొండ,మేజర్‌న్యూస్: శుక్రవారం పెనుగొండ మండలం పైలెట్ గ్రామం దేవా లో గ్రౌండ్ ట్రూతింగ్ పనులను పూర్తిచేసిన అనంతరం హెచ్చుతగ్గులకు సంబంధించి రైతులు దరఖాస్తు చేసుకోగా, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులు, భూ యజమానులతో కలిసి వారి భూమి వద్దకే వెళ్ళి పరిశీలించారు. భూ యజమాని సమక్షంలో తిరిగి సర్వే చేయించగా, కొలతలలో ఎటువంటి తేడా లేకుండా ఖచ్చితంగా రావడంతో జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి భూ యజమానితో మాట్లాడుతూ కొలతల్లో ఎటువంటి పొరపాటు లేదని రికార్డుల ప్రకారం ఖచ్చితంగా భూమి ఉందని, పిటీషన్ దారుడు సరిహద్దు రైతుకు జిల్లా జాయింట్ కలెక్టర్ వివరించారు. సంబంధిత రైతులు సంతృప్తిని వ్యక్తం చేశారు. అక్కడే 162 ధాన్యం వెరైటీ సాగు చేస్తున్న పొలమును జిల్లా జాయింట్ కలెక్టర్ పరిశీలించి రైతుతో మాట్లాడుతూ ఈ వరి రకం ఇంకా ఎన్ని రోజులకు కోతకు వస్తుందని అడిగి తెలుసుకున్నారు.

## సిద్ధాంతం పెరుగు లంక భూములను దళితులకు పంచాలి : సిపిఎం



పెనుగొండ,మేజర్‌న్యూస్: వశిష్ట గోదావరి సిద్ధాంతం పెరుగులంక భూములలో మట్టి అక్రమ త్రవ్వకాలను ఆపాలని, దళితులు మరియు పేదలకు ఆ భూములు పంపిణీ చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ మాట్లాడుతూ సహజ సిద్ధంగా గోదావరి పరివాహక ప్రాంతంలో ఏర్పడిన లంకలను కొంతమంది వ్యాపారులతో కుమ్మక్కై ఎప్పటికప్పుడు అక్రమంగా త్రవ్వేయడం జరుగుతుందని అన్నారు. పెరిగిన లంక ను త్రవ్వకాలు వలన రైతులు పండించుకునే సీ పట్టా భూములకు నష్టం జరుగుతుందని తెలిపారు. ఆ భూములు దళిత పేదలకు పంచాలని లంక ప్రాంతంలో ఆందోళన నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లంక మట్టి అక్రమ తవ్వకాలపై సన్నాహాలు చేసుకున్న సంగతులు పై సిపిఎం పెనుగొండ మండల తహసిల్దార్ వారికి ఫిర్యాదు చేసిన వెంటనే త్రవ్వకాలునిలిచిపోయాయని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు పెరుగు లంక భూములు పంచి వారి ఆర్థిక స్థితిగతులు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుసుమేవెంకటేశ్వరరావు,గుమ్మడి రాజు, గెద్దం నాగేశ్వరరావు, గెద్దం ప్రభాకర్ రావు, బత్తుల శీను, చింతా శ్రీను, గుమ్మడి భాను, గెద్దం చంటి కుసుమే నవీన్, నేలపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1న 10వ తరగతి సోషల్ స్టడీస్ పరీక్ష : డీఈవో

ఏలూరు,మేజర్‌న్యూస్ : రంజాన్ పండుగ తేదీ పై స్పష్టతలేని నేపథ్యంలో 10వ తరగతి సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహణపై డీఈవో వెంకటలక్ష్మమ్మ ఒక ప్రకటన విడుదల చేశారు. రంజాన్ పండుగ సెలవును కారణంగా ఈనెల 31గా రాష్ట్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించినందు వల్ల 31 తేదీన జరగవలసిన 10వ తరగతి సామాజికశాస్త్ర పరీక్ష ఏప్రిల్ 1వతేదీ మంగళవారంకు మార్చబడింది. ఈ విషయాన్ని జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థిని,విద్యార్థులకు తెలపాలని ఆదేశించారు.

## చిన్న వెంకన్న హుండీ ద్వారా రూ.86 లక్షల ఆదాయం

మొదటిపేజి తరువాయి

2-075 కేజీల వెండి లభించినట్లు ఈఓ పేర్కొన్నారు. పాతనోట్లు 500(1),1000(4), 2000(12),అలాగే 9విదేశీ కరెన్సీసైతం హుండీలో ద్వారాలభించినట్లు ఆలయఅధికారులు తెలిపారు. ఈక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్లు,ఆలయ సిబ్బంది, భక్తులు,సేవకులు, పాల్గొన్నారు.

## రూ.23 కోట్ల 75 లక్షలతో భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ ఐసీయూ 50 బెడ్స్ ఏర్పాటు ..

మొదటిపేజి తరువాయి

అన్నారు. శుక్రవారం భీమవరంలోని బీజేపీ నరసాపురం పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ భీమవరం ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ ఐసీయూ 50 బెడ్స్ ఏర్పాటు చేయటం వల్ల జిల్లా వాసులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఇప్పటివరకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలలో క్రిటికల్ కేర్ ఐసీయూ బెడ్స్ లేకపోవడం వల్ల ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి అత్యవసర చికిత్స కోసం పేషెంట్లను తీసుకొని వెళ్లవలసిన పరిస్థితి ఉందని ఉన్నారు. భీమవరంలో క్రిటికల్ కేర్ ఐసీయూ 50 బెడ్స్ విభాగం ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను ఢిల్లీలో కలిసి తాను గత డిసెంబర్ పదో తేదీన విజ్ఞప్తి చేయడం జరిగిందని, అడిగిన వెంటనే స్పందించి భీమవరంలో క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటుకు సహకారం అందించిన మంత్రి సత్య కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఏప్రిల్ నెలలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించి త్వరగా నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూస్తామన్నారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా తాడేపల్లిగూడెం, భీమవరం టౌన్, నర్సాపురం రైల్వే స్టేషన్ లలో అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ కు 32 కోట్ల 37 లక్షలు రూపాయలతో అమృత్ భారత్ పథకంలో పనులు జరుగుతుండగా ఇప్పటికీ 55శాతం పనులు జరిగాయి అన్నారు. ఎన్ హెచ్ 165 బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేందుకు నేషనల్ హైవే అధికారులతో ఢిల్లీలో సమావేశం నిర్వహించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాల ప్రకారం పీఎం గతిశక్తి అధికారులకు నివేదికను సమర్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా సిఎస్ఆర్ నిధులను నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తీసుకురావడం జరిగిందని, మరిన్ని నిధులను సాధించి అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీనివాస వర్మ తెలిపారు. చెన్నై నుండి విజయవాడ వరకు నడుస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు నర్సాపురం వరకు నడపాలని కేంద్ర రైల్వే మంత్రి తోపాటు ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేయడం జరిగిందని, అయితే కొన్ని సాంకేతిక సమస్యలు వల్ల అది ఆలస్యమవుతోందని, త్వరలోనే నర్సాపురం నుండి చెన్నైకు వం దే భారత్ రైలుకు ప్రయత్నిస్తున్నామన్నారు. తాడేపల్లిగూడెం రై ల్వే స్టేషన్లో హైదరాబాద్ నుండి విశాఖపట్నం వెళ్లే వన్దే భారత్ రైలు హాల్ట్ కోసం కూడా ప్రయత్నిస్తున్నానని కేంద్రమంత్రి తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 174 సమస్యలు ..

మొదటిపేజి తరువాయి

ఆదేశించారు. నూజివీడు నియోజకవర్గంలో అన్ని మండలాల ప్రజల శ్రేయస్సు, మెరుగైన సేవలు అందించడం కోసం చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు అందరూ పాల్గొని ఎవరి బాధ్యతలు వారు సంక్రమముగా నిర్వహించి విజయవంతం చేసారని వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేదికకు మండల నాయకులు కార్యకర్తలు కలిసి కట్టుకొని ప్రజలకు తెలియజేసి మంత్రి క్యాంపు ఆఫీసునకు పెద్ద ఎత్తున తరలి రావడానికి కృషి చేసిన అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు,ఇకనుండి ప్రతీ నెలా,ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగునని తెలిపారు. నాయకులందరూ ప్రభుత్వ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసి రానున్న 5 సంవత్సరాలు పేదవారి సమస్యలకు పూర్తి పరిష్కార మార్గం చూడాలని సూచించారు. ఇకనుండి ఏ సమస్య వచ్చినా ప్రభుత్వ అధికారులు స్పందించక పోతే నన్ను నేరుగా కలిసి సమస్యను విన్నవించుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు,ఈప్రజాసమస్యల పరిష్కారవేదికలో,తహశీల్దార్, మండల అధికారులు, రెవెన్యూ, విద్యుత్, ఆర్,అండ్,బి, హెల్త్, తదితర ప్రభుత్వ అధికారులందరూ పాల్గొన్నారు.

# వృద్ధురాలిని పెట్రోల్ పోసి కాల్చి చంపిన దుండగులు





**– నగదు,నగలు ఆపహరణ**

**: ఇన్చార్జి ఎస్పీ నయీమ్ అస్మి,డిఎస్పి శ్రావణ్ పరిశీలన**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు వెన్నవల్లి వారి పేటలో శుక్రవారం తెల్లవారుజామున శనాపతి రమణమ్మ అనే వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఆమెను హత్యచేసి ఆ తర్వత కాళ్లు,చేతులు కట్టి పెట్రోల్ పోసి కాల్చినట్టు సమాచారం. కాగా ఈ ఘటనపై పోలీసు శాఖకు సమాచారం అందిన వెంటనే, జిల్లా ఇన్చార్జి ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ కేసు పరిష్కారానికి అడిషనల్ ఎస్పీ నక్క సూర్యచంద్రరావు నేతృత్వంలో దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది అని,కేసు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, డీఎస్పీ శ్రావణ్ కుమార్,ఏలూరు వన్ టౌన్ సీఐ జి.సత్యనారాయణ,ఏలూరు టూ టౌన్ సీఐ వై.వి.రమణ,క్లూస్ టీమ్,డాగ్ స్క్వాడ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. వివిధ కోణాల్లో దర్యాప్తు జరిపి,సంబంధిత సాక్ష్యాలను సేకరించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. ప్రాథమిక విచారణలో కొన్ని కీలకమైన ఆధారాలు లభించాయి. మృతురాలి కుటుంబ సభ్యులు,స్నేహితులు,స్థానికులతో పోలీసులు మాట్లాడి, మరింత సమాచారం సేకరిస్తున్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తును కొనసాగిస్తూ, కారణాన్ని వెలికి తీసేందుకు దర్యాప్తు కొనసాగుతున్నట్లుగా జిల్లా ఇన్చార్జి ఎస్పీ తెలిపారు.ఈ కేసులో మృతురాలి వద్ద ఉండవలసిన నగదు బంగారం అపహరణకు గురైన నేపథ్యంలో మర్డర్ ఫర్ గైన్ దిశగా పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విచారణ వేగవంతం చేశారు.

## సీఐటీఐఐఎస్ 1.0 పథకం కింద అమరావతి, విశాఖ నగరాల ఎంపిక

**– విశాఖకు రూ.52 కోట్లు ,అమరావతికి రూ.72 కోట్లు కేటాయింపు**

**– ఎంపీ పుట్టా మహేష్‌కు కేంద్ర మంత్రి సమాధానం**



**దిల్లీ/ఏలూరు,మేజర్ న్యూస్ :** సిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ టు ఇన్నోవేట్, ఇంటిగ్రేట్ అండ్ సస్టైన్ (సీఐటీఐఐఎస్) పథకం 1.0,2.0 కింద గత ఐదేళ్లలో ప్రాజెక్టుల వారీగా మంజూరు చేసి, వినియోగించిన నిధుల వివరాలపై పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి తోఖన్ సాహు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.2019 మార్చి 6న చేసుకున్న ఒప్పందం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి సిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ టు ఇన్నోవేట్, ఇంటిగ్రేట్ అండ్ సస్టైన్ 1.0 ప్రోగ్రామ్ కింద అమరావతి, విశాఖపట్నం నగరాలు ఎంపికయ్యాయని, గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న 39 పాఠశాలల అప్‌గ్రేడేషన్ కోసం కేంద్రం మంజూరు చేసిన రూ.52 కోట్లు వినియోగించినట్లు కేంద్రమంత్రి బదులిచ్చారు.సీఐటీఐఐఎస్ 1.0 కింద అమరావతి నగరానికి 15 ఇ-హెల్త్ , వెల్‌నెస్ సెంటర్‌లు, 15 మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలు, 14 ప్రాథమిక పాఠశాలలు, ఒక బహుళ ప్రయోజన స్మశాన వాటిక అభివృద్ధికి కేటాయించిన రూ.80 కోట్లకు గాను రూ.72 కోట్లు మంజూరు చేయగా, రూ.66.47 కోట్లు ఖర్చు చేశారని కేంద్ర మంత్రి బదులిచ్చారు.

## స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు



**లింగపాలెం,మేజర్ న్యూస్:** స్వయం ఉపాధి సోపానం 2024 - 25 ఆర్థిక సంవత్సరం నకు సంబంధించి లింగపాలెం మండలంలో బీసీ,ఈ బీసీ,కాపు,వైశ్య కమ్మ వెబ్ సైట్ల ద్వారా వివిధ యూనిట్లకు బ్యాంకర్ల సమక్షంలో మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా 720 మంది అర్జీలు పెట్టుకున్నారు. ఎస్బిఐ పరిధిలోని కొత్తపల్లి, లింగపాలెం, తోచలక రాయుడు పాలెం గ్రామాలకు ఉదయం10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు,చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు పరిధిలో సింగగుడెం,ఎడవల్లి గ్రామాలకు మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. విద్యార్హత కుల ధ్రువీకరణ,వివిధ వివరాల పత్రాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే వాణి, బ్యాంకు మేనేజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# కొల్లేరు గ్రామాల్లో సిపిఎం ప్రజా చైతన్య యాత్ర

**– వలస పక్షులుగా మారిన ప్రజలకు జీవనోపాధి కల్పించాలి : సిపిఎం**




**ఏలూరు రూరల్,మేజర్‌న్యూస్ :** కొల్లేరు ఆపరేషన్ పేరుతో ప్రభుత్వం చేపట్టిన చర్యలు పేదలు, సొసైటీలు, డి.ఫారం పట్టాదారుల ఉపాధిని కొన్ని గ్రామాల్లో దెబ్బతీసిందని, జిరాయితీ రైతులు దారుణంగా నష్టపోయారని,ముంపు,కాలుష్యం సమస్య పరిష్కారం కాలేదని, కొల్లేరు పేదలు జీవనోపాధికి ఇతర ప్రాంతాలు, రాష్ట్రాలకు వలసలు పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కొల్లేరు ప్రజల సమస్యలపై సీపీఎం ప్రజా చైతన్య యాత్ర 2వ రోజు మండలం లోని శ్రీపర్రు, మహేశ్వరపురం, కలకుర్రు గ్రామాల గుండా సాగింది.ఈసందర్భంగా ఎ.రవి మాట్లాడుతూ కొల్లేరు సరస్సును 5 నుండి 3వ కాంటూరుకు కుదించాలన్నారు. కాలుష్యం అరికట్టాలన్నారు.నష్టపోయిన పేదలు,సొసైటీలు,డి. ఫారం పట్టాదారులకు కుటుంబానికి రెండెకరాల భూమి ఇవ్వాలన్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలన్నారు. నష్టపోయిన జిరాయితీ సన్న, చిన్నకారు రైతులకు భూమికి విలువైన ప్రత్యామ్నాయ భూమి ఇవ్వాలని,బెడ్ (లోతట్టు) గ్రామాల్లో రోడ్లు, వంతెనలు, చెరువులు, ఇతర ప్రజావసర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఛానలైజేషన్ అమలు చేసి కొల్లేరుపై భూములు,బెడ్, బెల్ట్ గ్రామాలను ముంపు బెడదనుండి కాపాడాలని, రైతాంగం నష్ట పోకుండా చూడాలన్నారు.రెగ్యులేటర్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో కొల్లేరు పరిధి పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేసే చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.లింగరాజు,కె.శ్రీనివాస్,పి.రామకృష్ణ,సీపీఎం నాయకులు ఎస్.సత్యనారాయణ మరియు ఆయా కొల్లేరు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రన్న స్వయం ఉపాధి సద్వినియోగం చేసుకోవాలి



**పెదవేగి,మేజర్ న్యూస్ :** చంద్రన్న స్వయం ఉపాధి పథకంలో భాగంగా మండల వ్యాప్తంగా బీసీ, ఈ బి సి లబ్ధిదారుల నుండి 1097 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని పెదవేగి ఎంపీడీవో పి.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలో ఉన్న బ్యాంకర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఎవరైతే స్వయం ఉపాధి పొందాలని దరఖాస్తు చేసుకున్నారో వారు తప్పనిసరిగా యూనిట్ స్థాపించాలని ఆయన సూచించారు. దరఖాస్తుదారులకు రుణం మంజూరు అయితే 50శాతం సబ్సిడీ ఉంటుందని, గతంలో బ్యాంకుల వద్ద నుండి రుణాలు పొంది తిరిగి చెల్లించకుండా ఉన్న వ్యక్తులకు స్వయం ఉపాధిలో రుణాలను మంజూరు చేయడం జరగదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు శ్రీను,నాగరాజు ,జయప్రకాష్, బాలకృష్ణ మండల పరిషత్ కార్యాలయం ఏవో పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింది పడి వృద్ధుడి ఆత్మహత్య



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పిల్లి గురు మూర్తి (63) అనే లంకపేట నివాసి ఏలూరు రైల్వే స్టేషన్‌లో ఫ్లాట్ ఫాం-2 చివర రైలు కింది పడి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు వెల్లడించారు. మృతుడు అనారోగ్యంతో బాధ పడుతూ తన భార్య చనిపోయి 6సం.లు అయినా ఇంకా తన జ్ఞాపకాలతో బాధ పడుతూ జీవితంపై విరక్తి చెంది చనిపోవాలానే ఉద్దేశ్యంతో గుర్తు తెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఏలూరు రైల్వే ఎస్ఐ.సైమన్ ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్టుమార్టం చేయించి మృత దేహంను మృతుని రక్త బందువులకు అప్పగించారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య**



**టి.నరసాపురం,మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాలు సందర్భంగా నిర్వహించే ప్రచార జాత కార్యక్రమం శుక్రవారం టి నరసాపురం, బందంచర్ల, కేతవరం,అల్లంచర్ల రాజు పాలెం, కొత్త గూడెం గ్రామాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా టి నరసాపురం అంబేద్కర్ సెంటర్ లో కృష్ణ చైతన్య ప్రచార జాత ను ఉద్దేశించి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించింది అన్నారు. భారత దేశంలో బ్యాంకుల జాతీయ కరణ,భూ సంస్కరణల చట్టం ద్వారా లక్షలాది ఎకరాల భూమి పేదలకు పంచిన ఘనత సిపిఐకే దక్కుతుంది అన్నారు. యుపిఎ 1 సిపిఐ మద్దతుతో సమాచార హక్కు చట్టం, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం సాధించినట్లు ఆయన తెలిపారు. కోనేరు రంగారావు భూ కమీషన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని పేదల కోసం గ్రామాలలో మూడు సెంట్లు,పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బికెఎంయు ఏలూరు జిల్లా కార్యదర్శి కుంచె వసంత రావు,జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గుర్వయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్లు బి ఎన్ సాగర్, తొర్లపాటి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాడిగడప జయరాజు, వీరంకి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన జీవనోపాధి,పొదుపుపై విస్తృత అవగాహన

– అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రజలకు మెరుగైన జీవనోపాధి ఏర్పాటు చేయటంతో పాటు, పొదుపు చేయడంపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఇటీవల అమరావతిలో జరిగిన ముఖ్యమంత్రి కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో జిల్లాకు సంబంధించి ప్రస్తావించిన అంశాలపై జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళా గ్రూపులకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న వివిధ రణాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. పిల్లలకు ఉన్నతమైన చదువులు చదివించాలని ఎక్కువ డబ్బును ఫీజులు రూపేనా చెల్లించి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఇంజనీరింగ్ వంటి కోర్సులు కన్నా ఐటిఐ, పాలిటెక్నిక్ వంటి కోర్సులు తక్కువ ఖర్చుతో పూర్తి అవడమే కాకుండా, ఉద్యోగ అవకాశాలు నూరు శాతం ఉన్నాయని ఈ విషయమై తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలు,డిఆర్డి ఏ, పరిశ్రమలు, డ్వామా,మున్సిపల్ శాఖలలో జరుగుచున్న కార్యక్రమాలపై ప్రధానంగా ప్రస్తావించారు. 25 శాతం ప్రజలు స్థానికంగా వినియోగించే ధాన్యము రకాలను పండించాలన్నారు. గేదెలు, ఆవులు ద్వారా వచ్చే పేడను కంపోస్ట్ గా వినియోగించి, తద్వారా వాటి యజమానులకు ఆదాయం సమకూర్చాలన్నారు. సాధ్యమైనంత ఎక్కువ కాటిల్ షెడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని డ్వామా అధికారిని ఆదేశించారు. ఎంతమందికి పశువులు ఉన్నాయి, ఇంకా ఎంత మందికి పశువులు అవసరం వివరాలను సేకరించి అవసరమైన వారికి పశువులను అందజేసేలా చర్యలు తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. సరైన రీతిలో జిల్లాలో గుర్రపు డెక్క నుండి వర్మీ కంపోస్ట్, తదితర వస్తువులను రూపొందించడానికి పెద్ద ఎత్తున ఆలోచన చేస్తున్నట్లు వివరించారు. హొటల్స్ ఫంక్షన్ హాల్స్ లో పెద్ద మొత్తంలో వచ్చే వేస్ట్ ను డిస్పోస్ చేసేలా వారు వద్దనే కంపోస్ట్ ఫిట్స్ ను ఏర్పాటు చేసుకునేలా తీర్మానించి సదరు యాజమాన్యాలకు తెలియజేయాలన్నారు. వేసవి వేడి గాలుల నుండి ప్రజలు రక్షణ పొందేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డీఏవో జెడ్.వెంకటేశ్వరరావు, ఉద్యానవన శాఖ అధికారి దేవేంద్ర కుమార్, డ్వామా పిడి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, పరిశ్రమ శాఖ అధికారి యు.మంగపతి రావు, సిపిఓ కే.శ్రీనివాసరావు, పశు సంవర్ధక శాఖ డిడి డాక్టర్ జవ్వార్ హుస్సేన్, జిల్లా కార్మిక శాఖ అధికారి ఎ.లక్ష్మి, జిల్లా చేనేత, జౌలి శాఖ అధికారి అప్పారావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లు ఉపసంహరించాలని కోరుతూ సిపిఎం నిరసన




**నరసాపురం,మేజర్న్యూస్ :** ట్రూ ఆఫ్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని,స్మార్ట్ మీటర్లు ఉపసంహరించాలని,సెకి ఒప్పందం టైం అప్ డే విధానం రద్దు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను నియంత్రిస్తాం విద్యుత్ బిల్లులు భారం తగ్గిస్తామని హామీ ఇచ్చారన్నారు. లోకేష్ యువ గళం పాదయాత్రలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి అని ప్రజలకు పిలుపునిచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు విధానాన్ని నిసిగ్గుగా అమలు చేస్తుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం తొమ్మిది మాసాల కాలంలో 9412 కోట్ల రూపాయలు ప్రజలపై సర్దుబాటు పేరుతో విద్యుత్ భారాలను మోపారన్నారు. మొత్తం రెండు విడతలుగా 15485 కోట్ల రూపాయలు భారం మోపారన్నారు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సకీ ఒప్పందాలపై విమర్శ చేసి నేడు అధికారంలోకి వచ్చాక నోరు మెదపట్లేదని విమర్శించారు.స్మార్ట్ మీటర్లను బిగించేందుకు 1,90 కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. ప్రజలపై అనేక విధాలుగా విద్యుత్ బారాల మోపుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆగ్రహానికి గురికావడం తప్పదని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని విద్యుత్ శాఖ టెక్నికల్ అధికారిని బి, మాధురి దేవికి అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జల్లి రామ్మోహన్ రావు, పట్టణ కమిటీ సభ్యులు మంచిది నీలకంఠం, నోములకొండ, కోడి లక్ష్మణ్, వాసా రామలింగం,పున్నానీ అప్పలనాయుడు,పొన్నాడ మల్లేష్,గట్టుం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతరను ప్రారంభించిన బడేటి చంటి





**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక కొత్తపేట 43వ డివిజన్‌లో వేంచేసి ఉన్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవాల భాగంగా శుక్రవారం వైభవంగా దేవాదాయ ధర్మదాయ శాఖ,ఉత్సవ కమిటీ సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న నేపథ్యంలో స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ నూకాలమ్మతల్లి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో మంత్రవాది రామకృష్ణ యోగానంద శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాసనసభ్యులు జాతర మహోత్సవ వేడుకలను ప్రారంభించారు. జాతరలో బేత,భూతాల వేషధారణలు,కోలాట నృత్య ప్రదర్శన, గోవిందా గోవిందా నృత్య ప్రదర్శన, కాళికాదేవి కాళికాదేవి, లక్ష్మీనరసింహ వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి. 42 డివిజన్ ఇంచార్జ్ త్రిపర్ణ రాజేష్ 43 డివిజన్ ఇంచార్జ్ ఉత్సవ కమిటీ చైర్మన్ దావాలా రంగా సత్యనారాయణ,సీనియర్ టిడిపి నాయకులు జంపా సూర్యనారాయణ,ఆలయ వ్యవస్థాపకులు కొఠారి అప్పల కొండలరావు,నీరుకొండ అప్పారావు, వలపుల నూకరాజు,ఉలింగల సురేష్,కరణం రాజు,కోలా సురేష్,నక్క నాగేశ్వరావు,గొంతిన రామకృష్ణ, సగిరెడ్డి చిరంజీవి మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారని,వారికి ప్రత్యేక అభినందనలు అని ఎమ్మెల్యే చంటి అన్నారు.ఈకార్యక్రమంలో సంబంగి కిరణ్ కుమార్, దుర్గారావు, సామంతుల ప్రకాష్,అగ్గాలశ్రీనివాసరావు, పీ పీ ఆర్ ఫ్రూట్స్ అధినేత ఉమామహేశ్వరరావు, కుమార్ స్వామి, ఉలింగల చందు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ విదేశీ పోర్టులకు రూ.504.22 కోట్లు కేటాయింపు

– ఎంపీ పుట్టా మహేష్‌కు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి



**దిల్లీ/ ఏలూరు,మేజర్ న్యూస్ :**ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయ విదేశీ పోర్టులకు గత ఐదేళ్లలో కేటాయించిన నిధుల వినియోగం, సరుకు రవాణాపై లోక్‌సభలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు, ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ శుక్రవారం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.ప్రపంచవ్యాప్తంగా ఇరాన్‌లోని చబహార్ పోర్ట్ (షాహిద్ బెహెస్తీ పోర్ట్), మయన్మార్‌లోని సిట్వే పోర్ట్ భారతదేశానికి చెందిన ఈ రెండు విదేశీ పోర్టులు పనిచేస్తున్నాయని, ప్రస్తుతం పూర్తి కావాల్సిన పోర్టు ప్రాజెక్టులు లేవని, గత పదేళ్లలో చాబహార్ పోర్టుకు రూ.500 కోట్లు కేటాయించగా, రూ.168.90 కోట్లు వినియోగించినట్లు, మయన్మార్ పోర్టుకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.4.22 కోట్లు కేటాయించగా, రూ.3.97 కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్రమంత్రి బదులిచ్చారు. గత ఐదేళ్లలో చాబహార్ పోర్టు నుంచి 1,07,45,574 మెట్రిక్ టన్నులు, మయన్మార్ పోర్టు నుంచి ఈ ఏడాది 46,317.96 మెట్రిక్ టన్నుల సరుకు తరలించినట్లు కేంద్రమంత్రి తెలిపారు.

## కార్పొరేషన్ రుణాల దరఖాస్తుల పరిశీలన,ఇంటర్వ్యూలు



**భీమడోలు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చంద్రన్న స్వయంఉపాధి సోపానం బిసి, ఇబిసి, కాపు, బ్రాహ్మణ, క్షత్రియ, కమ్మ, రెడ్డి, వైశ్య కార్పొరేషన్ రాయితీ రుణ దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియ భీమడోలులో శుక్రవారం జరిగింది. స్థానిక భీమడోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పద్మావతిదేవి నేతృత్వంలో కార్యాలయ సిబ్బంది, మండలానికి చెందిన సచివాలయ సిబ్బంది దరఖాస్తుదారుల నుంచి సంబంధిత సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేసారు. దరఖాస్తుదారులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా టెంట్లు ఏర్పాటు చేసి మంచినీటి వసతి కల్పించి తగిన ఏర్పాట్లు చేసారు. అధికారులు ఆరు బృందాలు ఏర్పడి వెరిఫికేషన్ ప్రక్రియ, ఇంటర్వ్యూలను సకాలంలో నిర్వహించారు. భీమడోలు, అంబరుపేట గ్రామాలకు చెందిన 811మంది దరఖాస్తు చేసుకోగా సుమారు 500మంది దరఖాస్తుల వెరిఫికేషన్, ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఏవోపీఆర్డీ సుందరి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీల పనితీరు మెరుగుపరచుకోవాలి





**ద్వారకతిరుమల,మేజర్న్యూస్:** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ జంగారెడ్డిగూడెం పరిధిలోని ద్వారకాతిరుమల మండలంలో గల మూడు సెక్టార్ ల పరిదిలోని 77 అంగన్వాడీ కేంద్రాలలో పని చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు సెక్టార్ మీటింగ్ స్థానిక యుటిఎఫ్ భవనం నందు శుక్రవారం ఉదయం నిర్వహించారు. మండలం పరిధిలోని సక్షం అంగన్వాడీలుగా ఎన్నిక కాబడిన 56 అంగన్వాడీ కేంద్రాలలోని కార్యకర్తలకు,సుపోషిత్ గ్రామ పంచాయతీగా నామినేట్ చేయబడిన మద్దులగూడెం పంచాయతీలోని అంగన్వాడీ కార్యకర్తలకు రివ్యూ నిర్వహించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.బ్యూలా పాల్గొని సక్షం అంగన్వాడీల పనితీరు మెరుగుపంచుకునేలా సూచనలు ఇచ్చారు. అంగన్వాడీ సేవల గురించి లబ్ధిదారులు అందరికి అవగాహన కల్పించి అందరికి సకాలంలో అంగన్వాడీ సేవలు అందేలా చూడవలెను అని మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమము నకు సెక్టార్ సూపర్ వైజర్లు టి. మేరీ మరియమ్మ, యమ్. లక్ష్మి రాజ్యం, కె.మణి కె.రాజు,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొగల్తూరులో సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభ





**– పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ,ఎమ్మెల్యే నాయకర్**

**మొగల్తూరు,మేజర్ న్యూస్ :** మొగల్తూరు లో ఉన్న సమస్యలు పరిష్కారం కోసమే గ్రామ సభ నిర్వహించినట్లు పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కుటుంబానికి మూలాలున్న మొగల్తూరు గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఆయన ఆదేశాల మేరకు నివేదికలు సిద్ధం చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమీషనర్ ఎం.కృష్ణతేజ తెలి పారు. మెగాస్టార్ చిరంజీవి సోదరుడు అయిన పవన్ కల్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉండటంతో పాటు వారు పుట్టి, పెరిగిన గ్రామం మొగల్తూరు అభివృద్ధికి ముందుకు వచ్చారన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం మొగల్తూరులో గ్రామ అభివృద్ధి సమావేశం నిర్వహించినట్టు ఆయన వివరించారు. ఈసందర్భంగా మొగల్తూరులోని పలువురు ప్రస్తుతం, మాజీ సర్పంచ్ లు మాట్లాడుతూ ఎంతో పురాతన ప్రాసత్యం ఉన్న రాజరిక వ్యవస్థ కొనసాగిన ఈ గ్రామంలో ఎంతో మంది సినీ, రాజకీయ, శాస్త్ర, రక్షణ రంగాలలో పేరుపొందినవారున్నారు. అటువంటి గ్రామం నుండి సినీ హీరోగా రాజకీయ రంగంలో తనదైన రీతిలో కొనసాగుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచనల మేరకు మేజర్ పం చాయతీ అయిన మొగల్తూరులో గ్రామస్తులు అందించిన విన్నపాలను తీసుకోవడం జరిగిందని కృష్ణతేజ తెలిపారు. గ్రామ మాజీ సర్పంచ్ మామిడిశెట్టి సత్యనారాయణ, కోట సంస్థాన వారసులైన కలిదిండి స్వర్ణ కుమార్ బాబు, ప్రసుత సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, వార్డు సభ్యులు మాట్లాడుతూ మొగల్తూరు పంచాయతీ పరిధిలో అపష్కతంగా ఉన్న కోనాయికోడు, మొగల్తూరు ప్రధాన కాలువలను ప్రక్షాళన చేయాలని గ్రామంలో నూరుశాతం డ్రెయినేజీ నిర్మాణం చేయాలని, పంచాయతీకి డంపింగ్ యార్డ్ కు అసవరమైన స్థలాన్ని కేటాయించాలని, గతంలో చిరంజీవి కుటుంబ సభ్యులు సాగు చేసుకున్న వ్యవసాయభూములు ప్రస్తుతం ముంపుకు గురవ్వుతున్నాయని ఆసమస్య పరిష్కరించేందుకు దర్భరేవు డ్రెయిన్ ప్రక్షాళన చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ మొగల్తూరు ప్రజల సమస్యలను, అర్జీలను వెంటనే పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని అధికారులు ను కోరారు. ఈ గ్రామ సభలో కాపు కార్పోరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు,రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళి కృష్ణ,జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి అరుణ,డిసిఎం పేషీ అధికారులు ఓఎస్ కె.వెంకట కృష్ణ, జి.ఆర్ మధుసూధన్, శివరామకృష్ణ,తహసీల్దార్ కె.రాజ్ కిషోర్, ఎంపీడీవో సిహెచ్ త్రిశూల పాణి, పంచాయతీ కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ బోణం నర్సింహరావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి అంటే అలంకారం కాదు - ప్రజల పట్ల బాధ్యత

**– వైస్ ఎంపీపీ నాగరాజుని అభినందించిన ఎమ్మెల్యే చింతమనేని**

**పెదవేగి,మేజర్ న్యూస్:** పదవి అంటే అలంకారం కాదు – ప్రజల పట్ల మనకు పెరిగిన బాధ్యతగా భావించాలి అని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషిచేయాలనీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఏలూరు రూరల్ మండలం వైస్ ఎంపీపీగా ఎన్నికైన గండికోట నాగరాజు శుక్రవారం ఉదయం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా వైస్ ఎంపీపీ గా ఎన్నికైన గండికోట నాగరాజుని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అభినందించారు. ఏలూరు రూరల్ మండల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నంబూరి నాగరాజు,క్లస్టర్ ఇంచార్జ్ నేతల



రవి,కొల్లేటి సంఘం అధ్యక్షులు సైదు సత్యనారాయణ ,కూటమి నాయ కులు జమలయ్య పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతి అనుమానాస్పదం.. విచారణ చేపట్టాలి

## నరసాపురంలో నిరసన






**నర్సాపురం,మేజర్న్యూస్ :** ఈనెల 25వ తేదీ రాజమండ్రిలో జరిగిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ గురువారం రాత్రి అంబేద్కర్ సెంటర్లో మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కొవ్వొత్తుల ర్యాలీ చేశారు. అనంతరం డిఎస్పి డాక్టర్.శ్రీ వేద కి వినతిపత్రం అందజేసి ప్రభుత్వం వెంటనే సిబిఐ ఎంక్వయిరీ చేసి న్యాయం చేయాలని వారు డిఎస్పిని కోరారు. ఈ ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పాల్గొని ప్రవీణ్ మృతికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు దళిత నాయకులు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ను ఉద్దేశపూర్వకంగా హత్య చేశారని, దీనిని కప్పిపుచ్చేం దుకు అనేక రకాల సాకులు చెప్తున్నారని విమర్శించారు. ఇటీవల కాలంలో క్రైస్తవులపై దాడులు పెరిగాయని, క్రైస్తవ మత ప్రచారకులు పై హత్యాయత్నాలకు కొంతమంది మతోన్మధులు పాల్పడుతున్నారు అన్నారు. ప్రభుత్వం పక్షపాతం లేకుండా విచారణ చేసి కారకులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఇంజేటి జాన్ కెనడి,కాకిలేటి ఆనంద్ కుమార్, సోడ దాశి శ్రీధర్, వర్ధనపు ఏసురత్నం, మైల బత్తుల శ్రీను,గాది రవి, పాస్టర్ వై.రూబేను,చిన్న వెంకటరావు,పాస్టర్ చదలవాడ జాన్ ప్రకాష్, దొండపాటి వెంకట్, వర్ధన సుధాకర్, కాకిలేటి రాజ్ కుమార్, చిలకపాటి జోసెఫ్, ఏలూరు కుమార్ రత్నం, పాకిర్ల ప్రసాద్ బాబు,వర్ధన విజయ్, గోగులమండ చంద్రశేఖర్,కందికట్ల అబ్ర హం, దాసరిరాజు,వర్ధనపుటింకు,టివెంకటేశ్వరరావు,తోట నాగేశ్వరరావు, తోట చిట్టిబాబు, మైలేవీరసింహ, కొల్లా బత్తుల ఆనందరావు,కోణాల శ్యామ్,పిట్ట రామారావు,కత్తిమండ నాని,గోడిసత్యనారాయణ,నల్లిప్రసాద్, పాల్గొన్నారు.

## తానా మహాసభలకు మంత్రి పార్ధసారధికి ఆహ్వానం



**ఏలూరు/నూజివీడు,మేజర్ న్యూస్ :** ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా)మహా సభలకు రావాల్సిందిగా తానా ప్రతినిధులు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధిని ఆహ్వానించారు. శుక్రవారం రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధిని కలిసి ఈ ఏడాది జూలై 3నుంచి 5 వరకు అమెరికాలోని డెట్రాయిట్లో జరిగే తానా మహాసభల ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. తానా చైర్మన్ గంగాధర్ నాదేళ్ల, తానా కాన్ఫరెన్స్ డైరెక్టర్ సునీల్, మాజీ అధ్యక్షుడు జయరాం కోమటి, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ఎస్సిలు అందరికి రుణాలు

**: ఎమ్మెల్యే చింతమనేని**



**పెదవేగి,మేజర్ న్యూస్ :** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు మంజూరయి , వారు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా సంబంధిత అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏ.ముక్కంటి శుక్రవారం ఉదయం దుగ్గిరాల్లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతమనేని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ నూతన ఈడి ముక్కంటికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.

## మజ్జిగ చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బడేటి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక పవర్ పేటలో మజ్జిగ చలి వేంద్రాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య (చంటి). ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ కో ఆప్షన్ సభ్యులుచోడే వెంకటరత్నం నాయుడు,ఏలూరు అర్బన్ డెవల ప్మెంట్ అథారిటీ మాజీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్,మాజీ కార్పొరే టర్ బౌరోతు బాలాజీ ,టిడిపి నాయకులు రెడ్డి నాగరాజు,టిడిపి నాయకులు ఆర్నే పల్లి తిరుపతిరావు,తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ పాట మూడవసారి వాయిదా



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రోడ్డు మార్జిన్లు, ఇతర ప్రాంతాల్లో వ్యాపారం చేసుకునే వారి దగ్గర నుండి పన్నులు వసూలు చేనుకునేందుకు ఏర్పాటు చేసిన పాట మూడోసారి వాయిదా పడింది. మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య అధ్యక్షతన పట్టణంలోని కాంట్రాక్టర్లతో మూడవసారి శుక్రవారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరకు పాడుకునేందుకు మూడవసారి కూడా ఎవరు అంగీకరించలేదు. చేపల మార్కెట్ తో పాటు, కబేలా తదితర వాటిని ప్రతి యాట బహిరంగ వేలం ద్వారా పాట నిర్వహిస్తారు. శుక్రవారం కూడా ఎవరు పాడుకునేందుకు ముందుకు రాకపోవడంతో తిరిగి శనివారం ఉదయం 11 గంటలకు వేలం నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారాలకు ఎంపికైన పోలీసులకు ఎస్పి అభినందనలు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఉగాది పురస్కారాల కు ఎంపికైన సేవా పథక గ్రహీతలకు,ఉత్తమ సేవా గ్రహితలకు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ,పోలీస్ అధికారులను అభినందనలు తెలియ చేశారు. ఏలూరు జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు సమర్ధవంతమైన సేవలను అందించేందుకు నిబద్ధతతో పనిచేస్తున్న అధికారులనుగుర్తించి,వారిసేవలను ప్రోత్సహించేం దుకు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్తమ సేవా పథకాలు ప్రదానం చేయడం జరిగింది.ఈ అవార్డులను అందుకున్న 11మంది పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

– సేవా పథకం గ్రహీతలు –ఇన్స్పెక్టర్ ఎం.వి. సుభాస్,నిడమర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ ,నూజివీడు రూరల్ సర్కిల్ ఆర్ ఐ జి.ఎస్.పి.ఎ. పవన్ కుమార్ ,ఏ.ఆర్ విభాగం,ఏలూరు జిల్లా హెడ్ కానిస్టేబుల్ 1792 టి.కె. కృష్ణారావు,ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్‌పోలీస్ కానిస్టేబుల్ సురేష్,చింతలపూడిపోలీస్ స్టేషన్‌కానిస్టేబుల్ ఏ.నాగ బాబు,టీ.నర్సాపురం పోలీస్ స్టేషన్ ఏలూరు రోడ్లు పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ 1831. ఎం.వి.ఆర్.ఎస్ నారాయణ,ఏలూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్210 వెంకటేశ్వర రావు ,ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ 1284 పీ.చిట్టిబాబు.

ఉత్తమసేవాపథక గ్రహీతలు –హెడ్ కానిస్టేబుల్ 1834 ఎం.శ్రీనివాస రావు,డిసిఆర్బి, ఏలూరుహెడ్ కానిస్టేబుల్ 226 పి.నాగు ఈ అధికారులు సమాజానికి విశేషమైన సేవలు అందించి, ప్రజల సంక్షేమం కోసం అపూర్వమైన కృషి చేసినందుకు గుర్తింపు పొందారు. ఈ అవార్డులను అందుకున్న అధికారులకు పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలిపారు.

# వైస్ ఎంపీపీని కైవసం చేసుకున్న కూటమి



**కైకలూరు, మేజర్ న్యూస్,** ఉత్కంఠ పరిస్థితుల మధ్య వైస్ ఎంపీపీ ఉప ఎన్నిక కూటమి బలపరచిన జనసేన అభ్యర్థి కైకలూరు 4వ సెగ్మెంట్ ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ గెలుపొందారు. కైకలూరు మండల ప్రజా పరిషత్ యొక్క ఉపాధ్యక్షుని ఎన్నిక కోసం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశము నందు అభ్యర్థి మంగనేని రామకృష్ణ ఎన్నికైనట్టు ధ్రువీకరించిన ఎన్నికల ఆఫీసర్ ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్ తెలిపారు. అనంతరం ఎన్నికల అధికారి ధృవపత్రం అందజేసినారు. సందర్భంగా కూటమి నాయకులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఎన్నికైన రామకృష్ణకి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసిన శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్, మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 30,31వ తేదీలలో కూడా రిజిష్ట్రేషన్ల సేవలు

ఏలూరు,మేజర్ న్యూస్ : ఆర్థిక సంవత్సరం ముగింపు దృష్ట్యా రిజిస్ట్రేషను డిపార్ట్మెంట్ ఈ నెల 30 ,31వ తేదీలను పనిదినలుగా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీచేసిందని జిల్లా రిజిస్ట్రార్ కె.శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రోజులలో రిజిష్ట్రేషనును కక్షిదారులు ఎటువంటి అదనపు రుసుము లేకుండా రిజిస్ట్రేషన్లు నిర్వహించు కోవచ్చునని ఆయన తెలిపారు. ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దీనితో పాటు ఏప్రిల్ 2వ తేదీ నుండి రిజిష్ట్రేషను డిపార్ట్మెంట్ స్లాట్ బుకింగ్ విధానంలో రిజిస్ట్రేషన్లు చేయడం జరుగుతుందని తెలియ చేసారు. దీని వలన ప్రజలు నిర్ణీత వేళల్లో స్లాట్ బుకింగ్ సమయంతో తమ రిజిస్ట్రేషను అతి త్వరగా చేసుకోవచ్చునని, దీనివలన ప్రజల సమయం వృధా కాకుండా ఉంటుందని తెలియ చేశారు.

## చింతన ఒలింపియాడ్‌లో మాంటిసోరికి రాష్ట్రస్థాయి బహుమతులు




**పాలకొల్లు,మేజర్ న్యూస్:** లజపతిరాయ పేటలోని పాలకొల్లు మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు గత నెలలో నిర్వహించినటువంటి చింతన నేషనల్ ఒలంపియాడ్ లో మాథమాటిక్స్, సైన్సు , ఇంగ్లీష్ విభాగాల్లో విద్యార్థులు రాష్ట్రస్థాయి లొ ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నట్టుపాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎస్ పి ఎస్ ప్రకాష్ తెలియజేశారు. విద్యార్థులకు రెగ్యులర్ సిలబస్‌తో పాటు ఐఐటి ఫౌండేషన్, ఈ– లెర్నింగ్, ఒలంపియాడ్స్ కోచింగ్ వంటి వివిధ అంశాల పట్ల శ్రద్ధ తీసుకుని ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా ప్రతి సంవత్సరం తమ స్కూల్ విద్యార్థులు క్రమం తప్పకుండా రాష్ట్ర స్థాయి బహుమతులు అందుకుంటు న్నారని స్కూల్ అకడమిక్ డైరెక్టర్ కెవి కృష్ణ వర్మ అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చింతన ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు అందించినటువంటి, మెరిట్ సర్టిఫికెట్లను, మెడల్స్, మెమెంటోలను ఈ సందర్భంగా వారు బహూకరించారు.

# మైనారిటీ వర్గాల ఋణాల కొరకు దరఖాస్తులు ఆహ్వానం

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఉపాధికల్పన పథకంనందు లబ్దిపొందుటకు జిల్లాలోని మైనారిటీ వర్గలు ముస్లిములు,క్రైస్తవులు,జైనులు,సిక్కులు, బౌద్ధులు,పారశీకుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి ఎన్.ఎస్.కృపావరం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద గరిష్ట ప్రాజెక్టు వ్యయ పరిమితి తయారీ రంగానికి రూ.5లక్షలు,సేవ రంగానికి రూ.2 లక్షలు. ప్రాజెక్టు ఏర్పాటు చేయు ప్రాంతంను,లబ్దిదారుల వర్గీకరణను బట్టి కేంద్ర ప్రభుత్వముచే సబ్సిడీ రేటు ప్రాజెక్టు విలువలో 15 శాతం నుండి 35 శాతం వరకు,లబ్దిదారుని వాటా సాధారణ వర్గం చెందిన వారికి 10 శాతం ప్రత్యేక వర్గం అనగా ఎస్సీ,ఎస్టీ, ఓబిసి, మైనారిటీలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు, మాజీ సైనికులు, వికలాంగులకు 5 శాతంతో ఏదేని బ్యాంక్ ద్వారా ఋణ సహాయం కల్పించబడును.

లబ్దిదారుల ఎంపిక విధానము జిల్లా స్థాయిలో పథకం అమలుపరచు సంస్థ లైన ,జిల్లా పరిశ్రమల కేంద్రం,జిల్లా ఖాదీ బోర్డు ,ఖాదీ అండ్ గ్రామీణ పరిశ్రమల కమిషన్ ద్వారా సంబంధిత బ్యాంక్‌తో సంప్రదించి స్కోరింగ్ విధానం ద్వారా లబ్దిదారుల ఎంపిక జరుగును. ఈ పథకం నందు ఋణం కొరకు ధరఖాస్తు మైనారిటీ అభ్యర్థులు కనీస వయస్సు 18 సం.లు. దాటి ఉండాలన్నారు. ప్రాజెక్టు ఏర్పాటుకు గరిష్ట వయో పరిమితి, ఆదాయ పరిమితి లేదు. తయారీ రంగంలో రూ.10లక్షలు పైబడిన ప్రాజెక్టులు ,సేవా రంగములో రూ.5 లక్షలు పైబడిన ప్రాజెక్టుల స్థాపనకు అభ్యర్థులు కనీసం 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఈ పథకం క్రింద నూతన ప్రాజెక్టుల,యూనిట్లు మాత్రమే మంజూరు కోసం పరిగణించ బడతాయన్నారు. ఇప్పటికే ఉన్న యూనిట్లు (PMRY, REGP లేదా భారత ప్రభుత్వము లేదా రాష్ట్ర ప్రభుత్వం) ఏదైనా ఇతర పథకం క్రింద ఇప్పటికే ప్రభుత్వ రాయితీని పొందిన యూనిట్లకు అర్హత ఉండదన్నారు. ధరఖాస్తు మైనారిటీ అభ్యర్థు https://www.kivconline.gov.in/pmegpeportal/jsp/pmegponline.jsp వెబ్ సైటు లో మాత్రమే సంబందిత పూర్తి సమాచారాన్ని పూరించాలని, అవసరమైన పాస్ పోర్ట్ సైజ్ ఫోటో ,ఆధార్ కార్డ్ ,కుల ధృవీకరణ పత్రం (వర్తించువారు) ప్రత్యేక కేటగిరి సర్టిఫికేట్ అవసరమైన చోట , గ్రామీణ ప్రాంత ధృవీకరణ, డీటైల్ ప్రాజెక్టు రిపోర్ట్ , విద్య/సాంకేతిక /ఈడీపీ శిక్షణ ధృవీకరణ పత్రం ,ఏదైనా ఇతర సంబంధిత పత్రాలతో పై తెలిపిన వెబ్ సైటులో మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

## మాస శివరాత్రి సందర్భంగా ఉమా చంద్రశేఖర స్వామికి ప్రత్యేక పూజలు




**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్డులో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతీ నక్షత్రంలో గల ఉమామహేశ్వర స్వామి వారికి మాస శివరాత్రి పురస్కరించు కొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణ పాల్గొనమాసం మాసశివరాత్రి అత్యంత పవిత్ర మైన రోజు సందర్భముగా వాసవి పంచాయతన క్షేత్రంలో వేంచేసియున్న శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి వారికి ఉదయం ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ, బాలు శర్మ లచే, విగ్నేశ్వర పూజ మహన్యాసం మూలవిరాట్ కు పంచామృతాలు, పలరసాలు, సుగంధ ద్రవ్యాలు విభూది, గందంతో విశేష అభిషేకములు జరిగినవి. శుక్రవారం సందర్భంగా వాసవి అమ్మవారికి విశేష పూజలు చేయడం జరిగినది. భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది. భక్తులందరూ విశేష సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ ఆర్యవైశ్య సెక్రటరీ నున్న సుందరం ట్రెజరర్ బోగవిల్లి రమేష్ పూర్వాధ్యక్షులు పేరూరి కాశయ్య మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా అందించిన ఎం.బి.ఆర్ ఫౌండేషన్



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** 18వ వార్డ్ తాళ్లముదునూరుపాడు గ్రామం ముస్లిం మసీద్ లో ఎంబిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 25కుటుంబాలకురంజాన్(తోఫా)కానుక అందజేశారు. సుమారు Rs.2000 విలువచేసే పదకొండు రకాల కిరాణా సరుకులు, ఉల్లిపాయలు, కూరగాయలు తో కూడిన కిట్టును 25 కుటుంబాలకు ఇవ్వడంజరిగినది.ఎంబిఆర్ ఫౌండేషన్ సూచనలతో ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ముస్లిం సోదరులు తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంబిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు పెంటపాడు ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాద్ రెడ్డి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రెడ్డి సంక్షేమ సేవ సంఘం అధ్యక్షులు ద్వారంపూడి వేణుగోపాల కృష్ణారెడ్డి, 18వ వార్డ్ ఇంచార్జ్ ఈదుపల్లి పాపారావు, మేడపాటి హరేంద్ర రెడ్డి పాల్గొన్నారు.ముదునూరుపాడుమసీద్ మరమ్మత్తుల కొరకు గల్ఫ్ దేశంలో ఉన్న ప్రసాద్ రెడ్డి సోదరుడు ఆర్థిక సహాయం చేస్తానని హామీఇచ్చారనితెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# యలమంచిలి ఎంపిపి ఎన్నికలో టిడిపి అరాచకం : వైసిపి



**యలమంచిలి,మేజర్ న్యూస్:** యలమంచిలిమండలం ఎంపీపీ ఎన్నికలు తెలుగు దేశంపార్టీ అడ్డుకుంటున్నారని, అధికంగా ఉన్న ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన వారిని, అయినప్ప టికీ అధికారం అడ్డం పెట్టుకుని టిడిపి అరాచకం సృష్టిస్తున్నారని, చించినాడ గ్రామంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎడ్ల తాతాజీ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ మంత్రి నిమ్మల వల్ల తనకు ప్రాణహాని ఉందని అన్నారు. గతంలో అనేకమంది ఎమ్మెల్యేలుగా చేశారని ఎన్నడూ లేని విధంగా తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు, రాజకీయాలు శాశ్వతం కాదని అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొని వైసీపీ ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు,చెల్లెం ఆనంద ప్రకాష్, రావూరి వెంకటరమణ బుజ్జి పాలపర్తి కృప నాథ్, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు పాల్గొన్నారు,

# ఉపాధి పనుల్లో రూ.3 కోట్లు పక్కదారి

**– అర్ధరాత్రి 2గంటలవరకు కొనసాగిన సామాజిక తనిఖీ ప్రజావేదిక**



**పెదవేగి,మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో పెదవేగి మండలంలో రూ.3కోట్ల వరకు అవినీతి జరిగినట్లుగా సామాజిక తనిఖీల్లో వెల్లడైంది. పెదవేగి మండలంలో 2023- 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.23కోట్ల ఉ పాధిపనులు జరిగాయి. ఈ పనులకు సంబందించి వారంరోజులుగా మండలంలోని 30గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి, ఎక్కడెక్కడ ఎన్ని పనులు జరిగాయి. ఎంతమేర నిధులు ఖర్చు చేశారు, పనులు సక్రమంగా చేశారా, నిధులు పక్కదారి పట్టాయా అని విచారణ చేశారు. అనం తరం గురువారం ఉదయం 10గంటలకు పెదవేగి మండలం పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదిన నిర్వహించారు. ఉదయం పది గంటలకు ప్రారంభమైన విచారణ గురువారం అర్థరాత్రి 2గంటలవరకు కొనసాగింది ప్రతి గ్రామంలోనూ చేసిన పనులు, నిధుల వ్యయంపై కూలంకషంగా సమీక్షించారు. చాలాచోట్ల పనుల్లో అవినీతి జరిగినట్లుగా తేల్చారు. పాత ఇళ్లను కొత్తగా కట్టినట్లుగా చూపించడం, మస్తర్లపై వేతనదారులు కాకుండా మేట్ ఒక్కరే సంతకాలు చేసి నిధులు కాజేయడం వంటి అంశాలను గుర్తిం చారు. అలాగే ఉద్యోగాలు చేసుకునే వారుకూడా పనికి వచ్చినట్లుగా చూపించి, ఆ మేరకు సొమ్మును తినేసిన ఉదంతాలు ఈ ప్రజావేదికలు బయటకు వచ్చాయి. పనికి రానివారికి మస్తర్లు వేసి, ఆ సొమ్మును లాగేసుకోవడం చేశారని తేలింది. తాళ్లగోకవరంలో చనిపోయిన 14 మందికి మస్తరు వేసి, సొమ్మును తమ ఖాతాలో వేసుకున్న సంఘటనపై విచారణాధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బి.సింగవరంలో పాలకవర్గం తీర్మానం చేసినట్లుగా తీర్మానాన్ని తయారుచేసి, సర్పంచ్ సంతకాన్ని పోర్జరీచేసి, ప్రజావేదికలో చూపించి నిధులను కాజేయాలని చూసిన ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ నిర్వాకాన్ని అదికారులు గుర్తించి చర్యలకు ప్రతిపాదించారు. వేగివాడలో ఏకంగా రూ.50 లక్షలవరకు నీదులు దుర్వినియోగమైనట్లుగా తేల్చారు. మొత్తంగా మయండలంలో రూ.23కోట్ల నిధులతో ఉపాధి పనులు జరుగగా రూ.3కోట్ల నిధులు దుర్వినియోగమైనట్లుగా గుర్తించారు. పక్కదారి పట్టిన, నిధులను బాద్యులనుంచి తిరిగి రాబట్టడంతోపాటు బాధ్యులపై క్రమశిక్షణా చర్యలకు ప్రతిపాదించామని విచారణాధికారులు స్పష్టంచేశారు.ఈ సామాజిక తనిఖీ కార్యక్రమంలో విజిలెన్స్ ఏపీడీ పురుషోత్తమ రావు, సోమాజిక తనిఖీ బృందం ఎస్ఆర్పీ సూర్య, ఎంపీడీవో పి.శ్రీనివాస్, ఏపీవో హేమలత, ఎన్ఆర్జీఎస్ బృందం పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మార్కెట్ ధర ప్రకారం కోకో గింజలు కొనుగోలు చేయాలి

**– ఉద్యాన శాఖ రాష్ట్ర డైరెక్టర్ కె.శ్రీనివాసులుకు వినతి**



**గుంటూరు/ఏలూరు, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మార్కెట్ ధర ప్రకారం కోకో గింజలు కొనుగోలు చేయకుండా కంపెనీలు వేూనగిన్తున్నాయని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర నాయకులు చెప్పారు. శనివారం గుంటూరులోని ఉద్యాన శాఖ కమిషనర్ కార్యాలయంలో ఉద్యాన శాఖ రాష్ట్ర డైరెక్టర్ కె. శ్రీనివాసులు కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర డైరెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్ ధర ప్రకారం కోకో గింజలు కొనుగోలు చేయాలని కంపెనీలను ఆదేశించామని, అన్ సీజన్ గింజలు కొనుగోలు సమస్యపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించామని, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు రావాల్సి ఉందని చెప్పారు. కోకో రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు, ఆంధ్రప్రదేశ్ కోకో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ, రాష్ట్ర నాయకులు గుది బండి వీరారెడ్డి, కోనేరు సతీష్ బాబు, కొసరాజు రాధాకృష్ణ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కోకో గింజలకు ధర కల్పించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని తెలియజేశారు. కంపెనీల మోసాలను అరికట్టాలని కోరారు.

# త్వరలో అన్ని గ్రామాల్లోనూ రీ సర్వే

## తాసిల్దార్ రాజరాజేశ్వరి

**నరసాపురం,మేజర్న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాల్లో త్వరలో భూముల రీ సర్వే చే పడతామని తాసిల్దార్ టిరాజరాజేశ్వరి తెలిపారు. శుక్రవారం ఆమె సూర్య ప్రతినిధితో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో మండలంలోని కే బేతపూడి, చిట్టవరం, గొంది, చిన్న మామిడిపల్లి, లిఖితపూడి, సరిపల్లి తదితర గ్రామాల్లో రీ సర్వే జరిగిందన్నారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వ భూములు, బంజర్లు, పోరంబోకులు, జురాయితి భూములు తదితర వాటిని గుర్తించి రికార్డులు తయారు చేయడం జరుగుతుందన్నారు.

ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఉమ్మడి ఆస్తులను ఈ సర్వే ద్వారా ఎవరి భూములు వారికి కేటాయించటం, వారికి ప్రత్యేక నెంబర్లు ఇవ్వడం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రస్తుతం నెల రోజులుగా మల్లవరం గ్రామంలో సర్వే నిర్వహిస్తున్నామని, రెవెన్యూకు సంబంధించిన కీలకమైన ఉద్యోగులు, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొంటున్నారని తెలిపారు. త్వరలో మండలంలోని తూర్పు తాళ్ళు, నవరాసపురం గ్రామాల్లో సర్వే చేపడతామన్నారు.

జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లోని ఈ సర్వే చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్న తాసిల్దార్ రాజరాజేశ్వరి తెలిపారు. డిప్యూటీ తాసిల్దార్లు కిషోర్, ప్రసాద్,ఆర్ఐ లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

# 1935 -2ఎఫ్లాను అమలు చేయండి

**– ఎమ్మెల్యే బాలరాజుకు ఏజెన్సీలో ఉన్న గిరిజనేతరులు విన్నపం**

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** ఏజెన్సీలో గిరిజనుల కోసం 1/70 చట్టాన్ని అమలు చేసినట్లు అదే ఏజెన్సీలో పుట్టి పెరిగిన గిరిజనేతరులకు 1935-2ఎఫ్లాను అమలు చేసి ఆదుకోవాలని గిరిజనేతరులు కక్కిరాల రాము సాదు చెన్నారావు కక్కిరాల ఉపేంద్ర రాంబాబు కొప్పుల జగన్ కోరుతున్నారు. శుక్రవారం గిరిజనేతరులు పత్రికా ప్రకటనలో పేర్కొంటూ జీలుగుమిల్లిలో గిరిజనేతరులు గిరిజన చట్టాలను ఉల్లంఘించి అక్రమంగా వ్యాపారాలు చేస్తున్నారని 55 మంది దుకాణదారులకు ఓ గిరిజన నాయకుడు గిరిజన నోటీసులు జారీ చేయడంతో ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నోటీసులు అందుకున్న దుకాణాదారులు గగ్గోలు పెడుతూ శుక్రవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి తమకు న్యాయం చేయాలని తమ కుటుంబాలను రోడ్లమీద పడవేయవద్దని వేడుకున్నారు. ఏజెన్సీలో 1/70 చట్టానికి ముందే ఏళ్ల తరబడి ఇదే ప్రాంతంలో పుట్టి పెరిగి నివాసం ఉంటూ తమ కులవృత్తులు, వ్యాపారాలు, చేసుకుంటూన్నామన్న పేర్కొంటున్నారు. ఏజెన్సీలో గిరిజన



చట్టాలను పటిష్టంగా అమలు చేస్తున్నప్పుడు, గిరిజనేతరులకు ఉన్న 1935 -2ఎఫ్లాను ఎందుకు అమలు చేయడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ఉన్న చట్టాలను పరిగణలోకి తీసుకుని ఆదుకోవాలని అధికారులను వేడుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టి బొమ్మ వెంకటేశ్వరరావు, కక్కిరాల అప్పారావు, కేసర్ల ప్రసాద్, అమ్మజూరి సత్యనారాయణ, రవి, గిరిజనేతరులు పాల్గొన్నారు.

## వాకింగ్ ట్రాక్ను ప్రారంభించిన ఎమ్మెల్యే పితాని



పెనుగొండ,మేజర్ న్యూస్: పెనుగొండ గ్రామసచివాలయం వద్ద ఉన్న పార్క్ వాకింగ్ ట్రాకింగ్ రూ. 28. 30 లక్షల పంచాయితీ సాధారణ నిధులతో మరమ్మతులు చేసి సుందరీకరించారు. శుక్రవారం ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ ఆ వాకింగ్ ట్రాక్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క శ్యామలసోని శాస్త్రి, జడ్పిటిసి సభ్యురాలు పోడూరి గోవర్ధన, డాక్టర్ కే.రామచంద్ర రాజు, మల్లుల లక్ష్మీనారాయణ ,కూటమినాయకులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు





చింతలపూడి,మేజర్ న్యూస్ : నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ అండ్ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో చింతలపూడి మండలం నాగిరెడ్డి గూడెం గ్రామంలో నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఇస్లావత్ బాలాజీని అదుపులోనికి తీసుకొని అతనికి సంబంధించిన ప్లాస్టిక్ డ్రమ్ములలో నిల్వ ఉంచిన 400 లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ద్వసం చేసి అతనిపై కేసు నమోదు చేశారు.

# కొవ్వొత్తులతో పాస్టర్ల నిరసన



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక గాంధీ బొమ్మల వద్ద తెలుగు రాష్ట్రాల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు, దైవ సేవకులు హైదరాబాదుకు చెందిన డాక్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల రాజమండ్రిలో ప్రమాదంలో మరణించిన ఘటన అనుమానస్పదమని, దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాలని పాస్టర్ సనమండ ఎబినేజర్ అన్నారు, ప్రభుత్వాలు అన్ని మతాలను సమానంగా చూడాలని క్రైస్తవ మతం అంటే చులకన భావం ఉండకూడదని రూబీన్ అన్నారు, క్రైస్తవులంతా ఒక త్రాటిపై ఉండి న్యాయం కోసం పోరాడాలని ఆయన హితోపలికారు, కొవ్వొత్తులతో నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేస్తారు, ఈ కార్యక్రమంలో అనేకమంది పాస్టర్లు అలాగే కండవల్లి వాసు, పసుపులేటి రాజేష్ ఖన్నా, మూర్ బాబు, రేణు బాబు, జకరయ్య, ఎస్తేరు రాణి, తదితరులు పాల్గొన్నారు,

## షాలెం సంస్థ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



**నరసాపురం, మేజర్న్యూస్** :పట్టణంలోని 1వ వార్డు, లాకు పేటలో షాలేమ్ సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర మాదిగ సంఘ నాయకుడు తెన్నేటి సురేష్ ఖన్నా మాదిగ శుక్రవారం పలువురు పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాలుగా సంస్థ తరపున మెడికల్ క్యాంపులు, వృద్ధులకు, వితంతువులకు వస్త్రాలు పంపిణీ, విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ, కంటి వైద్య శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు వంటి పలు సేవా కార్యక్రమాల ద్వారా ఏదో రూపంలో సహాయం అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరికొంత మంది పేదవారిని గుర్తించి ప్రతీ నెలా ఉచితంగా సుమారు వెయ్యి రూపాయలు విలువైన నిత్యవసర సరుకులతో పాటుగా పెంక్షన్ రూపంలో కొంత సొమ్ము కూడా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రత్నకుమారి, బవులూరి సునీత, ముస్కుడి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం విధ్వంసానికి మాజీ సిఎంలు వైఎస్ఆర్ ,జగన్ కారకులు

- రూ 829 కోట్లు నిర్వాసితుల అకౌంట్లో జమ చేసిన ఘనత ఎన్డీఏది
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు




పాలకొల్లు, మేజర్ న్యూస్: పోలవరం ప్రాజెక్టును ఆనాడు మధుకాన్ కాంట్రాక్టర్లు రద్దుచేసి రాజశేఖర్ రెడ్డి మొదటి విధ్వంసంచేశారని, 2019 లో రివర్స్ టెండరింగు పేరు చెప్పి 17 నెలలు ఏజెన్సీ లేకుండా రెండవ విధ్వంసం జగన్ చేశాడని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలవరం ప్రాజెక్టు గురించి జగన్ విధ్వంస ముఠా పదేపదే చెబుతున్న అబద్ధాలు, అసత్యాల తీవ్ర స్థాయిలో మంత్రి రామానాయుడు కౌంటరు ఇచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం 2014-19 నందు పోలవరం ప్రాజెక్టును పట్టాలెక్కించి 72 శాతం పనులు పూర్తి చేసిందన్నారు 2019లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినట్లయితే 2020 నాటికి పోలవరం పూర్తిచేసి కరువురహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే వాళ్ళమని అన్నారు. గత ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు పడ్డామని, సాయం అందించలేక పోయారని నిర్వాసితులు గగ్గోలు పెట్టారని,రూ 829 కోట్లు నేరుగా నిర్వాసితుల అకౌంట్లో జమ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిది అన్నారు. 2020 జగన్ విధ్వంసంతో రూ.440 కోట్ల డయాఫ్రమ్ వాల్ ధ్వంసం అయింది అన్నారు. జగన్ విధ్వంస ముఠా, చంద్రబాబు, పోలవరం గురించి మాట్లాడుతుంటే రావణాసురుడు రాముడు గురించి,రాక్షసులు యజ్ఞాలు యాగాలు గురించి మాట్లాడుతున్నట్లు ఉందని అన్నారు.

2020 ఆగస్టు వరదలకు డయాఫ్రమ్ వాల్ పోతే, 2021 జూన్, డిసెంబరు 2022 జూన్ అంటూ అంటే డయాఫ్రమ్ వాల్ ఉందో లేదో తెలియకుండా గత ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడారని అన్నారు. పోలవరం చరిత్రలో ఫేజ్-1, ఫేజ్-2 అంటూ 41.15,45.72 మీటర్లకు తీసుకువచ్చింది జగన్ అని అన్నారు.పోలవరం కుడి, ఎడమ కాలువల నీటి సామర్థ్యం 17,500 క్యూసెక్కుల నుండి 9 వేలుకు, 6 వేలుకు తగ్గించి ఉత్తరాంధ్రకు,రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్ అని అన్నారు.గత ప్రభుత్వం వల్ల పోలవరానికి రూ 50 వేల కోట్లు నష్టం వాటిల్లిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరాన్ని పట్టాలెక్కించారని తెలిపారు. జగన్ విధ్వంస ముఠా సైంధవుల్లా పోలవరం పురోగతికి అడ్డుపడుతూ అబద్ధాలు ప్రచారం చేస్తేనే ప్రజలు బుద్ధి చెప్పారని, భవిష్యత్తులో కూడా ఇదే రీతిలో బుద్ధి చెబుతారని అన్నారు.ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులను నూటికి నూరు శాతం ఆదుకుంటామని మంత్రి రామానాయుడు మరోసారి స్పష్టం చేశారు.

# ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన విప్ నాయకర్





## పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

నరసాపురం,మేజర్న్యూస్: రంజాన్ సందర్భంగా శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ ముస్లిం సోదర, సోదరిమణులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ నయీమ్ అస్మి, ఆర్డీవో దాసిరాజు డీఎస్పీ శ్రీ వేద పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రంజాన్ సందర్భంగా, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విప్ నాయకర్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో ముస్లింలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని తెలిపారు. మసీదులు,బరియల్ గ్రౌండ్ లు అభివృద్ధికి తమ వంతు కృషిచేస్తానని తెలిపారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ముస్లిం సోదరు లకు అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని, తప్పక వాటిని అందరూ వినియోగించు కోవాలని కోరారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ టి.రాజరాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఎం. అంజయ్య టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, జనసేనపార్టీ, టిడిపి పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ, ముస్లిం మత పెద్దలు, కౌన్సిలర్లు, సర్పంచ్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సమన్వయం,పర్యవేక్షణ, చిత్తశుద్ధితో పనిచేయాలి

- సమీక్ష సమావేశాలకు పూర్తి తాజా సమాచారంతో అధికారులు హాజరు కావాలి
- కేంద్ర ఉక్కు , భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీనివాస వర్మ



భీమవరం,మేజర్ న్యూస్: శుక్రవారం స్థానిక విష్ణు ఇంజనీరింగ్ కళాశాల ఆవరణ ఆడిటోరియంలో కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ సమన్వయం, పర్యవేక్షణతో అధికారులు అంకితభావంతో పనిచేస్తే ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో పేదలకు చేరుతాయన్నారు. ముందుగా శాఖల వారీగా సమావేశానికి హాజరైన జిల్లా అధికారుల వివరాలు తెలుసుకున్నారు. కొంతమంది జిల్లా అధికారులు హాజరు కాకపోవడం, కొంతమంది జిల్లా అధికారుల తరపున వారి ప్రతినిధులను పంపడం పట్ల కొంత అసహనాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సమీక్షించే సమావేశాలకు జిల్లాస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, కుదరకపోతే ముందస్తుగా జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకోవాలన్నారు. 35 శాఖల ద్వారా వివిధ రకాల 92 కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో అమలు జరుగుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడి నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రగతిపై శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ, ఆర్డబ్ల్యుఎస్, పంచాయతి రాజ్ శాఖలకు సంబంధించి చేపట్టిన పనులు ప్రగతి, ఖర్చు వివరాలను అధికారుల ద్వారా వివరణ కోరారు. ప్రభుత్వ పథకాల అమలను మరింత వేగవంతం చేసి మంచి ప్రగతిని సాధించేందుకు అధికార కృషి చేయాలి అన్నారు. కేంద్ర మంత్రి జిల్లా అభివృద్ధికి ఎంతో సహాయం చేస్తున్నారని, ఎన్ ఎం సి ఫండ్స్ నుండి 18.65 కోట్లను అందజేయడం జరిగిందన్నారు. మన జిల్లా పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రిగా ఉండటం మనకెంతో గొప్ప విషయం అని, వారి ద్వారా జిల్లా అభివృద్ధికి ఎంతో తోడ్పాటు లభిస్తుందని, ఇందుకు అనుగుణంగా అధికారులు కూడా కష్టించి పని చేయాలి అన్నారు. ఆచంట శాసనస భ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలవుతున్న వివిధ పథకాలను అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను మరింత అభివృద్ధి పథంలోని తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు, సిపిఓ కె.శ్రీనివాసరావు, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిఈఓ ఇ.నారాయణ, డి ఎం ఎం హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి,డ్వామా పిడి కె సి హెచ్ అప్పారావు, గ్రామ, వార్డు సచివాల అధికారి పై దోసిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ మండల అధ్యక్షుడిగా రాజేష్



కుక్కునూర్,మేజర్ న్యూస్: పోలవరం నియోజకవర్గంలో ని ఏడు మండలాలకు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులను ఆ పార్టీ అధిష్టానం ఎన్నుకోవడం జరిగింది ఇందులో భాగంగా కుక్కునూరు మండలానికి వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడుగా తాండ్ర రాజేష్ను నియమి ంచటం జరిగింది ఈ సందర్భంగా రాజేష్కు మండలంలోని కార్యకర్తలు అభిమానులు పార్టీ సీని యర్ నాయకులు పత్రిక విలేకరులు శుభాకాంక్షలు తెలియజే సారు ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నాకు ఈ బాధ్యతలు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని అలాగే పార్టీ కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ అభ్యున్నతకు ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతూ పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని వారన్నారు

## ఏప్రిల్ 1న 10తరగతి సాంఘిక శాస్త్రం పరీక్ష

భీమవరం,మేజర్ న్యూస్ : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 31న నిర్వహించవలసిన సాంఘిక శాస్త్రం పరీక్షను రంజాన్ పండుగ సందర్భంగా ఏప్రిల్ 1వ తేదీన నిర్వహించడం జరుగుతుందని,జిల్లాలోని ఉప విద్యాశాఖాధి కారులకు, మండలం విద్యా శాఖాధికారులకు, అన్నీ యాజమాన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఈ విషయాన్ని గమనించి సమాచారాన్ని అందరికీ తెలియజేయాలని డీఈవో ఇ. నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## కేంద్ర మంత్రి వర్మ చొరవతో 8 పీహెచ్ సిల అభివృద్ధికి రూ.74 లక్షలు



భీమవరం, మేజర్ న్యూస్ : కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ చొరవతో నర్సాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 8 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు 74 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని బీహెచ్ఈఎల్ సంస్థ ప్రతినిధుల బృందం శుక్రవారం స్థానిక విష్ణు కాలేజీ సమావేశ మందిరం నందు నిర్వహించిన దిశ సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ను కలిసి తెలియజేయడం జరిగింది. కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ విజ్ఞప్తి మేరకు తాము నరసాపురం నియోజకవర్గంలో పర్యటించామని, సరైన సదుపాయాలు, వైద్య పరికరాలు లేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సదుపాయాల కల్పనకు బీహెచ్ ఈఎల్ సంస్థ నుండి 74 లక్షల రూపాయలు కేటాయించినట్లు బీహెచ్ఈఎల్ ఏజీఎం మీనా తెలిపారు.

## ప్రతి సమస్య డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం



పెనుగొండ, మేజర్న్యూస్: పెనుగొండ టి.టి.డి.కళ్యాణ మండలంలోని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో, గ్రామ అభివృద్ధి సభను ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ ప్రారంభించారు.గ్రామసభ అభివృద్ధి సమావేశంలో గ్రామస్తులతో మాట్లాడి తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజల వద్ద నుండి తమ అర్జీలను స్వీకరించిన పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణ తేజ. గ్రామ సభ ద్వారా అందించిన ప్రతి సమస్యను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్లి త్వరలోనే పరిష్కారం చేస్తామని,గ్రామాల అభివృద్ధికి కావలసిన వనరులను,ఇండస్ట్రీలు వచ్చే విధంగా తోడ్పడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్,జిల్లా ఉన్నతాధికారులు,కూటమి నాయకులు,వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.